## తక్కువ మాట్లాడతా..ఎక్కువ పనిచేస్తా ..

**నాచారంలో ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 4 :** తక్కువగా మాట్లాడుతా.. ఎక్కువగా పనిచేస్తానని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు లేకుండా సేవలు అందిస్తామన్నారు. నాచారం డివిజన్‌లో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యకర్తలు, కాలనీ వాసులతో మాట్లాడి వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు నెలలు నా కోసం పనిచేయండి.. ఐదు సంవత్సరాలు మీకు సేవలు అందిస్తానని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి, నన్ను గెలిపించాలని కోరారు. సమన్వయంతో పనిచేస్తూ బీఆర్ఎస్ విజయానికి తోడ్పాటు అందించాలన్నారు. ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కారానికి కృషిచేశానని, అదేవిధంగా వంద పడకల దవాఖానను తీసుకువచ్చానని తెలిపారు. త్వరలోనే జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేస్తామన్నారు. వైద్యం కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా కార్పొరేట్ స్థాయిలో దవాఖానలో వసతులు కల్పించేలా చూస్తామన్నారు. మీ అందరి సమస్యలు తెలుసునని, మీకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు. మీ పిల్లల వైద్యవిద్యకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. యువతకు ఉపాధిని, శిక్షణను అందించే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను తీసుకువస్తామన్నారు. ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి, అభివృద్ధి పనులు చేపడతామన్నారు. చెరువుల సుందరీకరణకు కృషిచేసి, అందమైన పరిసరాలను తీర్చిదిద్ది, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. బీమా సౌకర్యం కూడా కల్పిస్తూ, వైద్యసేవలు అందేలా చర్యలు చేపట్టామన్నారు. ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ నాయకులు శ్రీరామ్ సత్యనారాయణకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, గ్రేటర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, డివిజన్ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజి, ఆటోయూనియన్ అధ్యక్షుడు మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



చిలుకానగర్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

**ఉప్పల్, అక్టోబర్4:** సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను బుధవారం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను చూసి మోదీ భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న ప్రధానమంత్రి అబద్దపు ప్రచారాలు మానుకోవాలన్నారు. ప్రధాని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నేతలు ప్రవీణ్, కొండల్‌రెడ్డి, నర్సింహ, జగన్, కిషన్, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ తనిఖీ

**రామంతాపూర్,అక్టోబర్ 4:** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డినగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో హాజరు పట్టిక,ఓపీ,స్టాక్,జెస్వై జేఎస్‌కే, ఇఎన్సి , ఇమ్యునైజేషన్ రిజిస్టర్లను తనఖీ చేశారు. అదే విధంగా ఫార్మసీస్టోర్‌ను ,ల్యాబ్ ఓటిని చూశారు.ఈ ఔషధి, పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పట్టణ ఆరోగ్యకేంద్రంలో సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా వైద్యధికారి శ్రీనివాస్.

# ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం అండ

- పలు చోట్ల బతుకమ్మ చీరలు పంపిణీ
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళాలోకం



చిలుకానగర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



చర్లపల్లిలో పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు



మల్లాపూర్ డివిజన్‌లో చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, వార్డు అధికారి రాజుగౌడ్

**ఉప్పల్,అక్టోబర్4:** ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని బొడ్రాయి సమీపంలోని మహిళాభవన్‌లో బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేసే బతుకమ్మ చీరలను బుధవారం ఆయన పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు బతుకమ్మ కానుకగా ప్రభుత్వం చీరలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ క్రీడాకారులకు ప్రోత్సాహకంగా అందించే తెలంగాణ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాసు, ప్రాజెక్టు ఆఫీసర్ రమాదేవి, స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, నేతలు సుధాకర్, భాస్కర్, సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పరమేశ్, వినోద్, నరేందర్, శ్రీకాంత్, మహిళలు పాల్గొన్నారు.

**నాచారంలో..**

నాచారంలోని భవానీనగర్‌లోని వార్డు కార్యాలయంలో బతుకమ్మ చీరలను మహిళలకు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో నేతలు సాయిజెన్ శేఖర్, మధుసూదన్‌రెడ్డి, కామేశ్వరి, సువర్ణ, సుగుణాకర్‌రావు, సుజాత, రవి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

**చర్లపల్లి డివిజన్‌లో..**

చర్లపల్లి: డివిజన్ పరిధిలోని కుషాయిగూడ సరస్వతి శిశుమందిర్ స్కూల్ ప్రాంగణం, పుక్కట్‌నగర్‌లో మహిళలకు ఏఈ స్వరూప, అధికారి సుధాకర్‌రావులతో కలిసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో సీఓలు గోపాల్‌రెడ్డి, హేమలత, ప్రేమ, శ్రీలత, స్వప్న, బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, రాజుగౌడ్, ధనుంజయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, నర్సింహ, ముత్యాలు, నజీర్, ఎల్లయ్య, పుష్పలత, సత్తెమ్మ, లలిత పాల్గొన్నారు.

**కాప్రాసర్కిల్‌లో..**

కాప్రా/మల్లాపూర్: 'బతుకమ్మ చీరల పంపిణీ' కార్యక్రమం కాప్రాసర్కిల్ మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ వార్డు కార్యాలయంతో పాటు పలు ఇతర కేంద్రాల్లో బుధవారం ప్రారంభమైంది. హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతిసుభాష్ రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి ప్రారంభించారు.కార్యక్రమంలో కాప్రా డీసీ ముకుంద రెడ్డి, ప్రాజెక్టు అధికారి బి.శ్రీనివాస్, వార్డు కార్యాలయం అధికారి షానవాజ్, ఏఈ స్రవంతి, సీఓ స్వామి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, సాయికుమార్, జైపాల్, రాకేశ్, రాజు, మౌలా, శేఖర్‌గౌడ్, నరేందర్, మహిళలు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో....**

మల్లాపూర్ డివిజన్ కౌండిన్య భవన్‌లో జరిగిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పాల్గొని మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మల్లాపూర్ వార్డు కార్యాలయం అధికారి రాజుగౌడ్, వెంకటేశ్, శ్రావణి తదితరులతో పాటు స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**కాప్రాలో..**

కాప్రాడివిజన్ బంజారా కాలనీలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి బంజారా కాలనీతో పాటు పరిసరకాలనీల నుంచి మహిళలు తరలివచ్చారు. కాప్రా డివిజన్ వార్డు కార్యాలయం అధికారి విజయ్‌రాజు, కాప్రా సర్కిల్ యూసీడీ విభాగం సిబ్బంది వారికి చీరలను పంపిణీ చేశారు.



కాప్రా డివిజన్ బంజారా కాలనీలో చీరలను పంపిణీ చేస్తున్న వార్డు అధికారి విజయ్‌రాజు, సిబ్బంది



నాచారంలో చీరలు పంపిణీ చేస్తున్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్



మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్ కార్యాలయంలో చీరలను పంపిణీ చేస్తున్నఎమ్మెల్యేసుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

# వందపడకల దవాఖాన మంజూరుపై హర్షాతిరేకాలు



చిలుకానగర్‌లో సీఎం కేసీఆర్, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్, నేతలు, కాలనీవాసులు

**ఉప్పల్, అక్టోబర్ 4:** ఉప్పల్‌కు వందపడకల దవాఖాన మంజూరు చేయడాన్ని స్వాగతిస్తూ చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ వైద్యాన్ని నిర్లక్ష్యం చేశారని, తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాతే వైద్యరంగానికి పెద్దపీట వేశారని తెలిపారు.కార్యక్రమంలో నేతలు ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, వీబీ.నర్సింహ, జగన్, కిషన్‌గౌడ్, నారాయణరెడ్డి, మహేందర్, నర్సింగ్‌రావు, రామానుజం, శ్రీనివాస్, యాదగిరి, అశోక్‌చారి, రమేశ్, రామచందర్, కృష్ణ, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

**వందపడకల దవాఖాన మంజూరు శుభపరిణామం**

రామంతాపూర్: పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్‌కు వంద పడకల దవాఖానను మంజూరు చేయడం శుభపరిణామమని ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్పని సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రామంతాపూర్‌లోని అరవింద్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్‌లోని అనేక కాలనీల్లో ఎంతో మంది పేద ప్రజలు నివాసముంటున్నారని వైద్యం కోసం కార్పొరేట్ దవాఖానలకు వెళ్లలేని పరిస్థితిలో ఇక్కడి ప్రజలు ఉన్నారన్నారు. ముందు చూపుతో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, వంద పడకల దవాఖాన మంజూరు చేయ డం ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైద్యశాల మంజూరు చేయించడంలో కృషి చేసిన ఉప్పల్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బండారు లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.




ఏఎస్‌రావునగర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ రామారావు తదితరులు

**రాధిక చౌరస్తాలో ..**

చర్లపల్లి:ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలో రాధిక చౌరస్తాలో ఉప్పల్‌కు వంద పడుకల దవాఖాన కేటాయించేందుకు చర్యలు తీసుకోవడంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు చిత్రపటాలకు రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ రామారావు క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజు, మణెమ్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, మురళిపంతులు, శోభారెడ్డి, సాంబశివరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌బాబు, రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, మొగులయ్య, సాంబయ్య, రమేశ్ పాల్గొన్నారు.